లాక్సో
మలబద్ధమును పోగొట్టి రెండు ముఖవికేచనములు అగును
ఒక మాత్ర సూర్యోదయమునకు ముందు వేడి నీటితో సేవింపవలెను
వెల 2 మాత్రల ప్యాకెటు 0 1 6

జీర్ణో
అన్ని విధముల అజీర్ణ వ్యాధులు పుల్లత్రేపులు సామాన్య మలబద్ధము, డోసు నీటినీరూరుట పీట్లను తగ్గించుటకో రామబాణము వంటిది రక్తమును శుద్ధిచేయును
వెల 4 పూటల మందుగల ట్యూబు 0-1-6

తవక్కల్ లెబార్టరీస్ ప్రైవేటు లిమిటెడ్ హైదరాబాద్

సంపుటము 11 సంచి

గోలకొండపత్రిక

హైదరాబాదు సోమవారము 23—9-1957
సంపాదకుడు ఎన్ నరోత్తమరెడ్డి ఎం ఎ
4 పేజీలు 7 నయాపైసలు

100648

ఇటీవలనే వర్షించిన దక్షిణ రా
మహాసభ సెప్టెంబర్ 29 నుండి హై
ఇరుగుతుంది "ఆంధ్ర హోంమంత్రి శ్రీ పంత్ ప్రారంభో
సంఘ
సంఘ
సంఘ

క్రొత్త ప్రయోగం ఆకాశవాణిలో వ్యవసాయ గోష్ఠి

డాక్టర్ పాల్ స్యూరాథ్

రేడియోను విద్యాబోధనకు వివిధ దేశాలలో వివిధ రకాలుగా ఉపయోగించుకుంటున్నారు ప్రపంచంలో అనేక ప్రాంతాలలో పిన్న పెద్ద పట్టణ పల్లె గ్రామ పల్లెలకే కాదు తప్పక ప్రత్యేక కార్యక్రమాల ముగింపు సందర్భంలోకూడా ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసుకున్నారు

ఒక గ్రామం గోష్ఠి సభ్యులు వ్యవసాయ పరిదర్శనం ఏర్పాటు చేశారు 3 000 గ్రామీణులు ప్రదర్శనానికి వచ్చారు ఆఖరి చర్చకు ఒక మైక్రోఫోనుకూడా ఏర్పాటు చేశారు ప్రతి గోష్ఠిలోనూ చర్చల్లో పాల్గొనడానికి కొందరు విడియ పడి కృషంగా అలవాటుపడి ఉత్సాహం చూపించారు

ఒక గోష్ఠిలో ఉపాధ్యాయుడు అధ్యక్షుడుగా ఉండి గోష్ఠిని ఒక బోధనా తరగతిలాగ నడిపాడు సభ్యుడు కలమీద అసీనులయ్యారు అధ్యక్షుడు కుర్చీని అలంకరించాడు ఆ సమయంలో శేనక్కడే ఉండడం సంభవించింది నాక్కూడా ఒక కుర్చీ ఇచ్చారుగానీ, ఒద్దని బూట్లు విప్పి సభ్యులతోబాటు మామన్నాను అందరూ క్రింద కూచుని ఉపాధ్యాయుడు మాత్రం కుర్చీలో కూచుండడం గురించి కొంత చర్చ జరిగింది అందరూ నవ్వుకున్నారు అప్పటినుంచి ఉపాధ్యాయుడుకూడా కుర్చీకి స్వస్తి చెప్పి సభ్యులతో బాటు తానూ క్రిందే కూచోవడము మొదలెట్టాడు

మేము జరిపిన పరిశీలనల ప్రకారము రేడియో వ్యవసాయగోష్ఠులు ఉన్న గ్రామాలవారు అవి లేని గ్రామాలవారికన్న చాలా విషయాలలో పైచేయిగా కనిపించారు

మేము ప్రతి గ్రామంలోనివారిని ప్రశ్నలు అడిగాము రేడియోతోడి

పశ్చిమ రాష్ట్రాల మండలి

పశ్చిమ రాష్ట్రాల మండలిలో పునర్నిర్మింపబడిన బొంబాయి మైసూరు రాష్ట్రాలున్నాయి క్రొత్త బొంబాయి రాష్ట్రంలో మాజీ బొంబాయి రాష్ట్రంలోని కర్ణాటక ప్రాంత అబూతాలూకా మినహాగాను కచ్ సౌరాష్ట్రం విదర్భ (మధ్య ప్రదేశ్) మరాఠ్వాడా (హైదరాబాదు) కలిపివున్నాయి క్రొత్త మైసూరు రాష్ట్రంలో పాత మైసూరు రాష్ట్రం కర్ణాటక (బొంబాయి) కర్ణాటక (హైదరాబాదు) కూర్గు దక్షిణ కెనరా (హైదరాబాదు) చేరి వున్నాయి

పశ్చిమ రాష్ట్రాల మండల వైశాల్యం 265 2 చతురపు మైళ్లు అంటే యిది భారతదేశం వైశాల్యంలో నూటికి 20 8 వంతులు ఈ మండలి జనాభా 677 లక్షలు అంటే దేశ జనాభాలో నూటికి 18 7 వంతులు ఈ మండలిలోని జనాభా సాంద్రత 255; అఖిల భారత జనాభా సాంద్రత 285; బొంబాయి రాష్ట్రంలో జనాభా సాంద్రత 252; మైసూరులో 258

పశ్చిమ రాష్ట్రాల మండలి మొత్తం వైశాల్యం 205 2 వేల చదరపు మైళ్ళు జనాభా 67 673 వేలు బొంబాయి 190 9 వేల చదరపు మైళ్ళు జనాభా 48 272 వేలు మైసూరు 74 3 వేల చదరపు మైళ్ళు జనాభా 19 401 వేలు సాగులోవున్న భూమి 957 5 లక్షల ఎకరాలు ఆహార ధాన్యాల ఉత్పత్తి 110 50 లక్షల టన్నులు (55 56) ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి 494 91 కోట్ల రూపాయలు తొలి ప్రణాళిక వ్యయం 96 52కోట్ల రూపాయలు

మైసూరు రాష్ట్రంలో సహజమైన ప్రాంతాలు రెండు వున్నాయి కుల్నాడ్ ఒరటి పశ్చిమ కనుమలు చేరువలో వున్న తీరమైదాన ప్రాంతాలు తూర్పు మైదాన ప్రాంతాలు రెండవది కుల్నాడుయొక్క సాలు వర్షపాతం 200 దుక్కులు తూర్పు మైదాన ప్రాంతం వర్షపాతం 70 దుక్కులు

మైసూరు రాష్ట్రంలో సహజ సరిహద్దులు పుష్కలంగా వున్నాయి రాష్ట్రపు వైశాల్యం ఆరవ వంతు ప్రాంతంలో పశ్చిమ అడవులున్నాయి చేకు మంచిగంధం రోజ్‌వుడ్ చెట్లు అక్కడ ఎక్కువ భారత దేశపు కాఫీ తోటలలో నూటికి 68 వంతులు మైసూరులో వున్నాయి ఇవిగాక అనేక రకాయాక రబ్బరు పోక యాలకుల తోటలు పశ్చిమ కనుమల ప్రాంతంలో వున్నాయి

బొంబాయి రాష్ట్రం సారవంతమైన నల్లరేగడి నేల కలిగి వున్నది దట్టమైన అరణ్యాలతో నిండివున్న గిర్నార్ పర్వతాలనుంచి సౌరాష్ట్రం ప్రారంభమైంది ఈ మండలంలో వ్యవసాయం ప్రధాన వృత్తి నూటికి 61 మందికి వ్యవసాయమే ఆధారం భారతదేశం మొత్తం మీద నూటికి 70 మంది వ్యవసాయంమీద ఆధారపడి వున్నారు

సహజ సంపదలు

పశ్చిమ రాష్ట్రాల మండలిలో ముఖ్యమైన ఖనిజ సంపద వున్నది మెంగనీసు ముడిఖనిజం బంగారం ఉప్పు వివిధ రకాల పుట్టి యిక్కడ లభ్యం కాగలవు

వస్త్ర పరిశ్రమ సిమెంటు బొగ్గు పింగాణీ పందదార, తైలాలు, ఇంజనీరింగు విద్యుచ్ఛక్తి పరిశ్రమలు బొంబాయి రాష్ట్రంలోను వస్త్ర పరిశ్రమ ఖనిజాలు, ధాతువులు పరిశ్రమలు ఇంజనీరింగు సంస్థలు మైసూరులో వున్నాయి

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో పశ్చిమ రాష్ట్రాలమండలి విదుమండలాలలోకి అగ్రస్థానం వహిస్తోంది ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు సరఫరా చేయబడే విద్యుచ్ఛక్తి 1706 000 కిలోవాట్ గంటలకు పెరుగుతుంది కోయినా ఉకాయ్ శరావతి ప్రాజెక్టుల నిర్మాణంలో వున్న తుంగభద్ర ప్రాజెక్టుల ఫలితంగా యీ మండలి యొక్క సాంఘిక ఆర్థిక స్వరూపాన్ని త్వరగా మార్చి వేయగలవు

పారిశ్రామిక పురోభివృద్ధి

మైసూరులో అనేక పెద్ద పరిశ్రమలున్నాయి భద్రావతిలోని ఇనుము ఉక్కు ఫ్యాక్టరీ మహాబాద్ భద్రావతిలలోని సిమెంటు ఫ్యాక్టరీలు ఎమోగాలోని అగ్గిపెట్టల ఫ్యాక్టరీ చెంగుళేరు మైసూరులలోని ఇన్సులేటర్ ఫ్యాక్టరీలు భద్రావతిలోని కాగితాల ఫ్యాక్టరీ హిందూస్థాన్ విమానాల కంపెనీ హిందూస్థాన్ యంత్రపు పనిముట్లు ఫ్యాక్టరీ కారత్ ఎలక్ట్రానిక్స్ ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ ముఖ్యమైనవి

మైసూరు రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతం విలువైన అనేక లభ్యమయ్యే పెద్ద అడవులతో నిండి వున్నందున పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయి మైసూరులో ప్రస్తుతంగల మూడు జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలు గాక శరావతి నదినుంచి 710 000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని అభివృద్ధిపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టనున్నది

భారతదేశంలోగల 350వస్త్ర పు మిల్లులలో 216 మిల్లులు బొంబాయి రాష్ట్రంలో వున్నాయి దేశం మొత్తంమీద ఉత్పత్తి అయ్యే వస్త్రాలలో నూటికి 70వంతులు నూలులో నూటికి 50 వంతులు బొంబాయి రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నాయి ఈ రాష్ట్రంలోని రెండు తైల శుద్ధి కర్మాగారాలలోను 35లక్షలటన్నుల తైలము ఉత్పత్తి అవుతోంది మన దేశానికిగల ఒకే ఒక ఆటమిక్ రియాక్టరు ప్రాచ్య ప్రాంతంలోని ఒకే ఒక బరువు నీటి ఉత్పత్తి ఫ్యాక్టరీ బొంబాయి రాష్ట్రంలోనే వున్నాయి

వ్యవసాయ ఉత్పత్తులు

ఈ మండలంలో సాగు చేయబడుతున్న భూమి 95 75 మిలియన్ల ఎకరాలు ఈ మొత్తం భారతదేశంలోనిసాగుబడి భూమిలోనూటికి 57న్నర వంతులు తొన్న నజ్జ బియ్యం ముఖ్యమైన ఆహార ధాన్యములు కాగా ప్రత్తి వేరుసెనగ వాణిజ్య పంటలైనాయి

ఈ మండలంలోని కొన్నిప్రాంతములు ముఖ్యంగా బొంబాయిలోని మరాట్వాడా ప్రాంతం కర్ణాటక మైసూరులలో అప్పుడప్పుడు వర్షపు కొరత సంభవిస్తూవుంటుంది పశ్చిమ కనుమలనుంచి నిటారు తీరపు ప్రాంతములకు మళ్ళించే పథకం క్రింద జలవిద్యుత్ శక్తి సంస్థకు నిర్మించబడింది

తొలి పరిణామిక ఆఖరునాటికి ఈ మండలంలోని రోడ్లు పొడవు 5 446 మైళ్ళు బొంబాయిలో ప్రతి 100 చదరపు మైళ్ళ ప్రాంతానికి 31 మైళ్ళ రైలుమార్గాలున్నాయి కర్ణాటక కుల్నాడు ప్రాంతాలు మినహాగా మైసూరుకూడా బాగా అభివృద్ధిచెందింది

పన్నులు

పన్నుల విచారణ సంఘం నివేదిక మేరకు 1953 54 లో పన్నులు బొంబాయిలో 10 21 రూపాయలు కాగా మైసూరులో 5 98 వంతుల అక్షరాస్యుల శాతం 1950 51 లో బొంబాయిలో 24 6 మైసూరులో 20 3 దేశం సగటు సంఖ్య 16 6

ప్రణాళికా వ్యయం

తొలి పరిణామికలో ఈ మండలం యొక్క పెట్టుబడి 282 94 కోట్ల రూపాయలు కాగా వ్యయము 201 52 కోట్లు పూర్వపు బొంబాయి సౌరాష్ట్ర మైసూరు కచ్ బొంబాయిలలో వైద్య సదుపాయాలు గృహ నిర్మాణం వెనుకబడ్డజాతుల సంక్షేమ కార్యక్రమాలు సంతృప్తికరముగా వున్నాయి ద్వితీయ పరిణామికకు పెట్టుబడి వ్యయం 494 9 కోట్లు ఇందులో బొంబాయి రాష్ట్రానికి 350 16 కోట్లు మైసూరు రాష్ట్రానికి 144 75 కోట్లు ఈ రెండు రాష్ట్రాలు కలిపి 237 3 కోట్లను సేకరించాయి

బొంబాయి మైసూరు రాష్ట్రాలు 1956 61 నాటికి వరసగా 15 49 లక్షల టన్నులు 5.10లక్షలటన్నుల ఆహార ధాన్యాలను అదనంగా సంపాదించడానికి అంగీకరించాయి తొలి పరిణామిక ఆఖరుకు 22 33లక్షల ఎకరాల భూమిసాగుకాగా ద్వితీయ పరిణామికా కాలం ఆఖరుకు 31 2 లక్షల ఎకరాలు సాగుకాగలదు

మైసూరు బొంబాయి రాష్ట్రాల పరిణామికలలోని ప్రాజెక్టులకు తోడు కేంద్ర ప్రభుత్వం యీ క్రిందిబాటిని నిర్వహిస్తున్నది హిందూస్థాన్ యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీ హిందూస్థాన్ ఆంటీబయాటిక్ ఔషధాలు మైసూరు ఇనుము ఉక్కు ఫ్యాక్టరీ హిందూస్థాన్ విమానాల కంపెనీ హిట్టి బంగారు గనులు భారత్ ఎలక్ట్రానిక్సు కాండ్లాలేవు ఇండియన్ టెలిఫోన్సు ప్రోటోటైపు యంత్రపు పనిముట్ల ఫ్యాక్టరీ

భారతదేశంలో క్షయవ్యాధి పరిశోధనలు

డాక్టర్ కె. సి. పండిట్

(డైరెక్టర్, భారత వైద్య పరిశోధన సంస్థ న్యూఢిల్లీ)

పరిశోధన సంస్థలు సాధారణంగా రెండు ప్రశ్నలను ఎదుర్కోవలసి వస్తుంది ప్రాథమిక పరిశోధనలు ఎంతవరకూ జరగాలి? పరిశోధనల ఫలితాలను ఎవిధంగా అమలు జరుగుతున్నదీ ఎంతవరకూ పరిశీలించాలి?

పరిశోధన ఫలితాల సక్రమ వినియోగాన్నిగురించిన పరిశీలనలుక్రమబద్ధంగా కేంద్ర ఆదేశాల క్రింద సాగింద వచ్చును ప్రాథమిక పరిశోధనలు మాత్రం వ్యక్తిగతంగా వ్యక్తి యొక్క ప్రతిభ ప్రాతిపదికగా కొనసాగాలి జాతీయ సంస్థలు ఎవిషయాలపై పరిశోధనలు ముందుగా జరగాలి అనే విషయాన్ని తామే నిర్ణయించుకొని దానిని అమలు జరుపుకాయి ప్రాథమిక పరిశోధనలకుభంగం లేకుండా అత్యవసర సమస్యలను గురించి పరిశోధనలు కొనసాగించడమే భారత వైద్య పరిశోధన సంస్థ ప్రధాన లక్ష్యం

భారత ప్రజారోగ్య శాఖ ఎదుర్కొంటున్న అతి క్లిష్ట సమస్యలలో క్షయ వ్యాధి ఒకటి భారత దేశంలో మలేరియా తర్వాత అతి ప్రబలంగాను జాతీకరంగాను వున్న వ్యాధి యిదే

ఆరోగ్య పరిశీలన అభివృద్ధి సంఘం 1954లో తయారుచేసిన అంచనాలను బట్టి భారత దేశంలో 25 లక్షలమంది క్షయవ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నారనీ సాలీనా సుమారు 5లక్షల మంది ఈవ్యాధివల్ల మరణిస్తున్నారనీతేలింది ఈలెక్కలు ఉజ్జాయింపు లెక్కలు మాత్రమే ఈ పరిస్థితిని అదుపులో పెట్టడానికి ఆస్పత్రులలో క్షయరోగులకు 5లక్షల పడకలు 4 000 క్షయ చికిత్సా కేంద్రాలు అవసరమని ఆ సంఘం అభిప్రాయ పడింది అయితే యిట్టి సౌకర్యాలను వెంటనే కల్పించడం సాధ్యం కాదు

ఆరోగ్య పరిశీలన సంఘం సైనికదళాలను దేశీ సుదు క్షయవ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నదోనలకు మాత్రం ప్రత్యేక ఆస్పత్రులల్లో చికిత్సలు చేయబడుతూ ఆస్పత్రి క్షయవ్యాధి కాక్కాలికి ఉపశమనానికి చికిత్సచేయడమే గాని క్షయ రోగక్రిమిని సంహరించే మందులు లేవు రోగికి వ్యాధి నిరోధక శక్తిని కలిగించడంపైన ఎక్కువ శ్రద్ధ తీసుకోబడింది విశ్రాంతి కేంద్రాలకు పంపడం మంచి ఆహారం మంచి గాలి కలచోట్లవుంచి అత్యవసరమైన సందర్భాలలో శస్త్ర చికిత్సలు చేసే పద్ధతి ఈ చికిత్సా విధానం విశేష కాలయాపనతో అధిక వ్యయంతో కూడివుండి చిట్టచివరకు సత్ఫలితాలు సిద్ధించేవి కావు

నిరోధక చర్యలు

క్షయ వ్యాధిని కుదర్చడానికి శక్తిమంతమైన ఔషధాలు వ్యాధి నిరోధానికి బిసిజి టీకాలువుపయోగంలోకి రావడంతో వ్యాధి నిరోధానికి నిర్దిష్టమైన దర్శనాలు తీసుకోబడుతున్నాయి 1951లో దేశవ్యాప్తంగా బిసిజి టీకాల ఉద్యమం ప్రారంభింపబడింది క్షయవ్యాధిపోకే అనుగంగలవారందరికీ బిసిజి టీకాలు చేయడం 1960 లో పూర్తి కాగలదని భావించబడుతున్నది

దేశంలో క్షయవ్యాధి ప్రాబల్యాన్ని సత్వరమే తగ్గించడానికి క్షయ నివారణ ఔషధాలను భారీ ఎత్తున వుపయోగించడానికి తలపెట్టబడింది వ్యాధి పరీక్షా కేంద్రాలు కూడా ఎక్కువ చేయబడుతున్నాయి

పరిశోధన కార్యక్రమం

క్షయవ్యాధికి సంబంధించిన పరిశోధనలుమూడు రకాలు క్షయవ్యాధి వ్యాప్తికి సంబంధించిన పరిశీలనలు ప్రయోగశాలలో జరిపే పరిశీలనలు పారిశ్రామిక పరిశీలనలు

పరిస్థితిపరిస్థితులలో క్షయవ్యాధి వ్యాప్తికి సంబంధించిన పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్య మివ్వాలని నిర్ణయించబడింది ఇతర దేశాలలో యీవిషయమై పరిశోధనసమీపమైన కృషిజరిగింది భారతదేశంలోని పరిస్థితులు సాంఘిక ఆచారాలలో ప్రాంతీయ భేదాలుండడంవల్ల సమగ్రమైన అభిప్రాయం ఏర్పడితే తప్ప నివారణదర్శల సమలు జరుపడానికి వీలులేదు భారత దేశంలో క్షయ వ్యాధి యొక్క వ్యాప్తి ప్రాబల్యాను గురించి సరైన పరిశీలనలు జరుగలేదు అందువల్ల క్షయవ్యాధి ఎల్లదేశంలోని వివిధ ప్రాంతాలలోనూ కలుగుతున్న మరణాలసంఖ్య ప్రజలలోని వివిధ వర్గాలలో ఎ వర్గం వారు యెక్కువగా ఈవ్యాధికిగురిఅవుతున్నారో ఎరగం ఆహారం తీసుకొంటున్న వారిలో ఈవ్యాధి ప్రబలంగా వున్నదో పరిశీలించాలి ఇటీవలకను గొనబడిన క్షయనివారణౌషధాలవుపయోగాలను ప్రాశస్త్యాన్ని ప్రయోగశాలలో జాగ్రత్తగా పరిశీలించాలి దేశీయ వైద్య విధానాలలో క్షయచికిత్సకు పేర్కొనబడిన ఔషధాల విషయమై ప్రత్యేకమైన పరిశీలనలు జరపాలి ఈ రంగంలో విశేషానభవంగలవారు ప్రాథమికపరిశీలనలు జరపాలని నిర్ణయించబడింది

క్షయవ్యాధి పరిశీలనలు

శ్వాస కోశానికి సంబంధించిన క్షయవ్యాధి ప్రజలలోని వివిధ వర్గాలలో ఎవర్గం వారిలో ఎక్కువ ప్రబలంగా వున్నదో తెలుసుకోడానికి క్రిందటి సంవత్సరం దేశ వ్యాప్తంగా పరిశీలనలు ప్రారంభింప బడ్డాయి ఈ పరిశీలనల నిర్వహణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయబడింది ఎక్సరే ఫోటోలు తీసి వ్యాధిని నిదానం చేయడానికి ఆరుచోట్ల సంచార ఎక్సరే దళాలు నెలకొల్పబడ్డాయి ఆ దళాలు నగర గ్రామీణ ప్రాంతాలలో సంచారం చేసి పరిశీలనలు జరుపుతున్నాయి క్షయ రోగం వ్యాపించడానికి గల ముఖ్య కారణాల విషయమైకూడా పరిశీలనలుజరగుతున్నాయి బిసిజి టీకాల అనంతరం వ్యక్తులలోవచ్చే మార్పులను గమనించి, అందుకు సంబంధించిన వివరాలు తయారు చేయడానికి ఒక పథకం అమలు జరుపుకున్నది

ప్రయోగ కేంద్రాలు

ఇటీవల కనిపెట్టబడిన స్ట్రెప్టోమైసిన్ పారా అమినో సాలిసిలిక్ ఐసోనికోటిక్ హైడ్రాజైడ్‌నకైగ పాళ్లలో వుపయోగిస్తే క్షయరోగక్రిముల నన్నింటిని నాశనం చేయకపోయినా వ్యాధిని అణచడానికి వుపయోగపడతాయి క్షయరోగులకు ప్రత్యేక చికిత్సా కేంద్రాలను నెలకొల్పడం భారతదేశంలో వెంటనే సాధ్యం కానందున రోగి గృహంలోనే క్షయ నివారణౌషధాలను పరిమితంగావుపయోగించింది ఈవ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా కట్టుదిట్టం చేయడానికి బ్రిటిషు వైద్య పరిశోధనా సంస్థ ప్రపంచారోగ్య సంస్థలతోడ్పాటుతో పరిశీలనలు జరుగుతున్నాయి

క్షయవ్యాధి నివారణకు సాంఘిక స్థాయిలో కృషి జరగవలసి వుండుటవల్ల పరిశోధనల వల్ల ఎక్కువ ప్రయోజనముండదు ఇటీవలి క్రొత్త సాంకేతికంగా అభివృద్ధిచెందిన అనేక యితర దేశాలలో క్షయవ్యాధి క్రమంగా తగ్గజొచ్చింది ఆ దేశాలలో ఉన్నత జీవన వ్యయప్రమాణాలుండడమే అందుకు కారణం

భారత దేశం యీ నాడు ఆర్థికంగా సాంఘికంగా పురోభివృద్ధి చెందుతున్నది ప్రజల జీవన వ్యయ ప్రమాణాలు పెంపొందితే వ్యాధిగ్రస్తత తగ్గగలదు

దసరా దీపావళి
కొ అదు

31 వ సంయుక్త వారము
అంజలీ ఎక్స్‌ప్రెస్
సువర్ణసుందరి
రీగల్ హైదరాబాద్
19 వ వారము
ప్రభాత్ - నిజామాబాద్
6 వ వారము
నాగేశ్వర్ - కొత్తగూడెం
తదుపరి మార్పు
భారత్ - కరీంనగర్
రాధాకృష్ణ -మహబూబ్‌నగర్
ప్రేమ్ - నల్గొండ
సోమవారము పా॥ 2 30 గం॥
ప్రత్యేక మ్యాటిని
(Truplx) ఫ్రమియా రిలీజ్

దసరా & దీపావళికి


భూక్రాంతి పథంలో

వినోబా

మైసూరుప్రదేశము మరియు కర్ణాటకమునకు రావడము ఇదియే మొదటి సారి భూదాన ఆందోళనము యొక్క రిన్నర సంవత్సరముల తదుపరి మేము యిచ్చటి వచ్చినాము ఇది కొద్ది భూదానముతో ఆరంభమయ్యి బీహారుప్రదేశములో లక్షల ఎకరముల భూదానముదొరికి ఉత్కళలో గ్రామదానాలు దొరికిన విధమునకు మైసూరులో గ్రామదానాలు దొరికినవి తమిళనాడులో గ్రామదానాలతో పాటు గ్రామసంకల్పము చేయబడినది గ్రామ సంకల్పమనగా గ్రామ ప్రజలు సామూహికముగా సంకల్పము చేయుట అనగా ఆ గ్రామం బాధ్యత ఆగ్రామ ప్రజలు చూచుకొనుట అనగా అదొక చిన్న రాష్ట్రమగును దానితదుపరి మేము కేరళకు వచ్చాము అచ్చట శాంతి సేన స్థాపన చేసినటుల మీరు వినివుందురు ఇప్పుడు హిందుస్థానములో శాంతి కాపాడేబాధ్యత పోలీసు మరియు మిలిట్రిపైవుంది ప్రజలలో కల్లోలములు చెలరేగుతున్నవి వీటి నందమక్తి పొందవలె కేవలము ప్రభుత్వమును అణచుటవల్లనే ముక్తి దొరకదు భిన్న భిన్నమైన రాజకీయ పక్షములు పేరు పేరునలు చేయుదురు కాని అవియన్నియు శాంతి యొక్క బాధ్యత తీసుకోవు అందువల్ల శాంతి స్థాపన చేయుటకు సమాజము బాధ్యత వహించవలెను లేకన్న గ్రామ రాజ్యము యొక్క రక్షణ కాజాలదు

ఇవియన్నియు చేసిమేము కర్ణాటకములో ప్రవేశించాము అందువల్ల ఆ మొత్తంభారం మీకు ఉచితముగా దొరికినది ఇది మా మొదటి రోజు కాదు రిన్నర సంవత్సరముల తదుపరి మొదటి దినము ఇచ్చట కొలది సమయములోనే ఎక్కువపని కాగలదనే ఆశ పెట్టుకున్నాము పరిపూర్ణమైన భూక్రాంతి ఈ హనుమంతుని గడ్డపై రాలేదు ఈరోజు పొద్దున ఒక పోదరుడు కర్ణాటకయొక్క గౌరవము చదువుతు హనుమంతుని స్మరించాడు గురు ఎల్లరు హనుమంతుని వానరసేన అనుచరని మేము కోరుతాము

గాలి నీరువలె భూమి అందరికి దొరకవలె ఇది తెల్సుకొనుట దుర్లభము కాదు చదువురానివాడు కూడ సునాయాసముగా దీనిని తెల్సుకోగలడు కాని చదువుకున్న పెద్దలు తెల్సుకొనుట కష్టము ఎందుకనగా వారలు ప్రపంచములోవున్న భిన్న భిన్నవాదములు నేర్చుకున్నారు కాని కార్యాచరణశూన్యం వాదము చేసుకూడదు దానిలో సమయము నష్టమగును పరిణామము ఎమివుండదు అందువల్ల మేమిమాటలతోచెప్పము ఆందోళనముయొక్క మొదటిరోజునుండి ప్రజలలో ఎన్నియోతీరుల అనుమానాలు వచ్చాయి కాని ఇప్పుడు అవియన్ని దూరమయినవి ప్రజలు ప్రశ్నలు వేస్తు అలసిపోయినారు కాని బాబా నడచుతు అలసిపోలేదు అందువల్ల వారల మందర ఒకే సమన్వయ వుంది అదిఏమనగా భూదానములో నిరుగున్నలు కావలెననుటయే హిందుస్థానములో అందరు ఈపనిలో భాగము తీసుకుందురని మా విశ్వాసము

భూదాన ఆందోళనము మొదలిడెదనని పత్రికలలో ప్రచురించినారు భారతదేశములో ఈ ఆందోళనము నడచివచ్చిన కాని పాకిస్థాన్‌లో భూమి ఎక్కువదరని ప్రజలు అనుకోవచ్చారు పరామర్శ వెనుకంతివేయకుండ ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళుదురని కపాల్ భాగ్ అన్నారు ఇక్కడనేను తెలుపుటకు కారణమేమన సత్యముయొక్క ప్రచారం ఎవరు కయినఅవుతుంది సత్యమున్నయెడల ప్రచారమవుతుంది యీ ఉద్యమాన సత్వము నశించిపోవలె నని విజ్ఞానపు ప్రచారము ఘోషణ చేస్తుంది విజ్ఞానపు దేశములో చిన్నచిన్న దేశములు నిలువజాలవు అటులయిన చిన్నచిన్న యిజ్జమాటేమి దేశముల హద్దులు మాసిపోవుచున్నవి చిన్నచిన్నవి ఒకటే పెద్ద రాష్ట్రముగా మారుతున్నవి దేశపు హద్దు మాసిపోవుచున్న పొలముల హద్దులు ఎలావుండును? ఇది విజ్ఞాన యుగము కోరిక నా నాయొక్క

ని అనేక మా మాయొక్క ని అనవలసిందిగా విజ్ఞానము చెపుతున్నది ఈమాటనఆత్మజ్ఞానం చెప్పుతున్నది ఆత్మ జ్ఞానము మరియు విజ్ఞానము రాజా పెటవున్నవి

భూమి అనక్తి చాలావుందని ఒక సోదరుడు మాతో ఈరోజు అన్నాడు అనక్తివుండుటనుంచిదే మన ముఖ్యమంత్రికూడ భూమికావాలనేఆనక్తి కలగవలె వారు 1-2ఘంటలు భూమిపై పనిచేయవలె దానివల్ల ఆయువు పెరుగును ఆరోగ్యము బాగగును బుద్ధిపెరుగును గాలి శరీరశ్రమవల్ల తేజస్వి పెరుగును ఇది రుషి అనుభవము, మీకు వృషభ స్వప్నాలు తెలుసును వృషభ రాజు పెద్దరు రెంటి అర్థము ఎద్దనిపిస్తుంది నుండు ఎద్దు మరియు వెనుకటపినడమును కన్నడంలో వస్వ అనగాఎద్దు కర్ణాటకములో వస్వ చాలా పెద్దరుషి అయినాడు రుషియొక్క కృపతో ఘనిష్ట సంబంధముందని దీని అర్థము భూమితో సంబంధమున్నపుడే మనుష్యుడు బుద్ధిమంతుడగుతాడు సంబంధముండుటనగా యీ మమత్వము కాక భూమిపైపనిచేయుటతో సంబంధముండవలె గాలి నీరుయొక్క ఆసక్తి వలె భూమిపై పనిచేయుటకే ఆసక్తి కూడ వుండవలె ఎవనుకైన ఒకరికి దొరికిన అందరికి దొరకవలెననుట ఈశ్వరీయ యోజన అందువల్ల భూమికి ఆసక్తితో విరోధములేదు బాబా భూమిఆసక్తి పెంచవలె నంటాడు

(అనువాదం కె రంగారావు)

పన్నులు

పన్నుల విచారణ సంఘం నివేదిక మేరకు 1953 54 లో పన్నులు బొంబాయిలో 10 21 రూపాయలు

వ్యవసాయం ప్రధాన వృత్తి నూటికి 61 మందికి వ్యవసాయమే ఆధారం భారతదేశం మొత్తం మీద నూటికి 70 మంది వ్యవసాయంమీద ఆధారపడి వున్నారు

సహజ సంపదలు

పశ్చిమ రాష్ట్రాల మండలిలో ముఖ్యమైన ఖనిజ సంపద వున్నది మెంగనీసు ముడిఖనిజం బంగారం ఉప్పు వివిధ రకాల పుట్టి యిక్కడ లభ్యం కాగలవు

వస్త్ర పరిశ్రమ సిమెంటు పింగాణీ పందదార, తైలాలు, ఇంజనీరింగు విద్యుచ్ఛక్తి పరిశ్రమలు బొంబాయి రాష్ట్రంలోను వస్త్ర పరిశ్రమ ఖనిజాలు, ధాతువులు పరిశ్రమలు ఇంజనీరింగు సంస్థలు మైసూరులో వున్నాయి

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో పశ్చిమ రాష్ట్రాలమండలి విదుమండలాలలోకి అగ్రస్థానం వహిస్తోంది ద్వితీయ ప్రణాళిక ఆఖరుకు సరఫరా చేయబడే విద్యుచ్ఛక్తి 1706 000 కిలోవాట్ గంటలకు పెరుగుతుంది కోయినా ఉకాయ్ శరావతి ప్రాజెక్టుల నిర్మాణంలో వున్న తుంగభద్ర ప్రాజెక్టుల ఫలితంగా యీ మండలి యొక్క సాంఘిక ఆర్థిక స్వరూపాన్ని త్వరగా మార్చి వేయగలవు

పారిశ్రామిక పురోభివృద్ధి

మైసూరులో అనేక పెద్ద పరిశ్రమలున్నాయి భద్రావతిలోని ఇనుము ఉక్కు ఫ్యాక్టరీ మహాబాద్ భద్రావతిలలోని సిమెంటు ఫ్యాక్టరీలు ఎమోగాలోని అగ్గిపెట్టల ఫ్యాక్టరీ చెంగుళేరు మైసూరులలోని ఇన్సులేటర్ ఫ్యాక్టరీలు భద్రావతిలోని కాగితాల ఫ్యాక్టరీ హిందూస్థాన్ విమానాల కంపెనీ హిందూస్థాన్ యంత్రపు పనిముట్లు ఫ్యాక్టరీ కారత్ ఎలక్ట్రానిక్స్ ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ ముఖ్యమైనవి

మైసూరు రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతం విలువైనఅనేక లభ్యమయ్యే పెద్ద అడవులతో నిండి వున్నందున పారిశ్రామిక అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయి మైసూరులో ప్రస్తుతంగల మూడు జలవిద్యుచ్ఛక్తి కేంద్రాలు గాక శరావతి నదినుంచి 710 000 కిలోవాట్లు విద్యుచ్ఛక్తిని అభివృద్ధిపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టనున్నది

భారతదేశంలోగల 350వస్త్ర పు మిల్లులలో 216 మిల్లులు బొంబాయి రాష్ట్రంలో వున్నాయి దేశం మొత్తంమీద ఉత్పత్తి అయ్యే వస్త్రాలలో నూటికి 70వంతులు నూలులో నూటికి 50 వంతులు బొంబాయి రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్నాయి ఈ రాష్ట్రంలోని రెండు తైల శుద్ధి కర్మాగారాలలోను 35లక్షలటన్నుల తైలము ఉత్పత్తి అవుతోంది మన దేశానికిగల ఒకే ఒక ఆటమిక్ రియాక్టరు ప్రాచ్య ప్రాంతంలోని ఒకే ఒక బరువు నీటి ఉత్పత్తి ఫ్యాక్టరీ బొంబాయి రాష్ట్రంలోనే వున్నాయి

వ్యవసాయ ఉత్పత్తులు

ఈ మండలంలో సాగు చేయబడుతున్న భూమి 95 75 మిలియన్ల ఎకరాలు ఈ మొత్తం భారతదేశంలోనిసాగుబడి భూమిలోనూటికి 57న్నర వంతులు తొన్న నజ్జ బియ్యం ముఖ్యమైన ఆహార ధాన్యములు కాగా ప్రత్తి వేరుసెనగ వాణిజ్య పంటలైనాయి

ఈ మండలంలోని కొన్నిప్రాంతములు ముఖ్యంగా బొంబాయిలోని మరాట్వాడా ప్రాంతం కర్ణాటక మైసూరులలో అప్పుడప్పుడు వర్షపు కొరత సంభవిస్తూవుంటుంది పశ్చిమ కనుమలనుంచి నిటారు తీరపు ప్రాంతములకు మళ్ళించే పథకం క్రింద జలవిద్యుత్ శక్తి సంస్థకు నిర్మించబడింది

తొలి పరిణామిక ఆఖరునాటికి ఈ మండలంలోని రోడ్లు పొడవు 5 446 మైళ్ళు బొంబాయిలో ప్రతి 100 చదరపు మైళ్ళ ప్రాంతానికి 31 మైళ్ళ రైలుమార్గాలున్నాయి కర్ణాటక కుల్నాడు ప్రాంతాలు మినహాగా మైసూరుకూడా బాగా అభివృద్ధిచెందింది

పన్నులు

పన్నుల విచారణ సంఘం నివేదిక మేరకు





ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణాశాఖ

టెండరు ప్రకటన

నకింద్రాబాదులో బస్సు డిపో నిర్మాణంకొరకు టెండర్లు కోరబడుతున్నవి

	బిల్డింగు రోడ్డు	బిల్డింగు రోడ్డు
టెండర్ ఫారంలు అమ్మబడు స్థలం	(నిర్మాణ స్థలంలో	ఎని మొదలగునవి
టెండర్ల అమ్మకపు రికార్డులు		
1 అంచనా మొత్తం	రూ 59 000	రూ 8 000
ఇంజనీరుతో డిపాజిటు చేయవలసిన బయానా ధనం	రూ 1 180	రూ 1 560

ఈ రెండు పనులకొరకు స్పెసిఫికేషన్లనూ ప్లానులనూ యీ క్రింద పేర్కొనబడిన కార్యాలయంనుంచి ఆఫీసులు పనిచేసే ఎదైనా రోజున ప్రతిపనికి రూ 5 ల చొప్పున చెల్లించి పొందవచ్చును ఈ మొత్తం వాపసు చేయబడదు ఈ పనులకు బయానా ధనాన్ని ఆర్థిక సలహాదారు మరియు చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా ముషీరాబాదు హైద్రాబాదు దక్కన్ వద్ద డిపాజిటు చేయవలెను టెండర్లు 1957 అక్టోబర్ 10వ తేదీ పగలు 12 గంటల వరకు దాఖలు చేయవలెను అవి అదేరోజున సా 3 30 గంటలకు తెరవబడగలవు పనులను 1958 జనవరి 31 వ తేదీ వరకు పూర్తిచేయవలెను

(సం) గురుపర్షాద్
జనరల్ మేనేజరు

" అమృతాంజని అభిరుచిగలవారు "
ప్రతి ఆదివారము సా॥ 6-30 గం॥ రేడియో సిలోన్
41 మీటర్ల పై కార్యక్రమము వినండి

రేడియో

హైద్రాబాద్

411 0 మీటర్లు (730 కిలోసై)
23 సెప్టెంబరు సోమవారం

ఉ 6-50 సుప్రభాత్ (భ) కార్యక్రమ వివరణ 7-00 తె-వా 7-15 మాడూరు చిన్న బాలయ్య నాదస్వరం (విజయవాడనుండి రిలే) 7-45 క-వా 8 00ఆం-వా 8-15హిం వా 8-30 షేక్ దావూద్ తబ్లా 8 45 అబ్దుల్ షకూర్ ఘజల్ 9-00 వార్తా సమాప్తి

మ॥ 12-30 మిశ్ర మాధురి (భ) 12-50 మ-వా 1-00-మ హిం సమాజం పండుగలు పబ్బాలు ప్రసంగము కె కమలాదేవి ప్రశ్నావళి ఇష్టాగోష్ఠి 1 30 వాద్యగోష్ఠి 1-50 తె వా 2-00 ప్రసార సమాప్తి

సా॥ 5-30 అబ్దుల్ షకూర్ ఘజల్ 5-45హిందూస్థానీసంగీతపాఠం 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6 15గ్రామ మరియు విశేషాలేమిటి?మామిడిచెట్టు ఘజల్ నిక గేయం వ్యవసాయ గోష్ఠి ఫిల్మ్‌గీతం (భ) సంస్కృత కథానాయికలు ప్రసంగము 7-00 తె-వా 7-15 గ్రామసమ పురాణ కాలక్షేపం 7-30 వార్తా సమీక్ష (ఉర్దూ) అబిద్ అలీఖాన్ 7 45 ఆప్ కా పత్ మిలా (హిందీ) 7-50 వసంతాశంకర్ గీతావళి 8-00 షేక్ దావూద్ తబ్లా 8-15 ఎమ్ ఆర్ కుర్దూకర్ ఖయాల్ 8-30 కౌ పుష్ప 9-00 అం-వా 9-15 ఉ-వా 9-30 పథేర్ బాబ్ దేవతా నాటిక(ఉర్దూ) రచన అన్వర్ మోఅజ్జమ్ 10-30 భ్రసారసమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ 6 30శుభోదయం 6 35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని (ఎ భ) 7-00తె-వా 7-15 మాడూరు చిన్న బాలయ్య నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8 00 ఆం వా 8 15హిం వా 8-30 ప్రసార సమాప్తి

మ॥ 1-00 మ హిళా సమాజం (హైద్రాబాద్‌నుండి రిలే) 1-30 శ్రీ య సంగీత్ (భ) 1-40 హిం-వా 1-50 తె-వా 2-00 వయొలిన్ నీలియ విద్యాంసుడు 2-30 ప్రసారసమాప్తి

సా 5-30 మాడూరు చిన్న బాలయ్య నాదస్వరం 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి?మామిడిచెట్టు ఘజల్ నిక గేయం వ్యవసాయ గోష్ఠి సంస్కృత కథానాయికలు ప్రసంగము 7-00తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము పురాణకాలక్షేపం పమ్మ సత్యనారాయణమూర్తి 7-30 వాసా కృష్ణమూర్తి వయొలిన్ యెల్లా సోమన్న మృదంగం 8-00 ఆం-వా 9-15 సాహిత్యానందిని స్వయకవిత ఎండిపోర్లు వసంతకుమారి దేవి 9-30 ఎ ఐ ఆర్ వాద్యబృందము 10 00 ఎన్ పురుషోత్తమాచారి 10-30 ప్రసార సమాప్తి

ఏరంగల్ జిల్లాలో పంటల పరిస్థితి

(స్వ వి)

వరంగల్ సెప్టెం 22

వరంగల్లు జిల్లాలో పంటల పరిస్థితి యీ సంవత్సరం బాగులేనట్లు నేడు యిక్కడికి అందిన సమాచారములవల్ల తెలుస్తున్నది పునాసపంటలు పెసర పత్తి మొక్కజొన్న వేరుసెనగ మొదలగునవి రోగములుతగిలి చెడిపోయినవి

రోగ అవి వరిపంట నీరు పకాలములో చెరువులలోకి రానికారణమున తగుకాలంలో నాటు వేయకపోవడం మూలాన కాటికరోగం చల్లితెగులు మొదలగు తెగుళ్ళము లాన సగానికి సగంమాత్రమే పంట చేతికిరానున్నట్లు భావింపబడుతున్నది ఇదేకాక ప్రభుత్వము తవావీ బకాయాలను నిర్బంధముగా వసూలుచేయటంమూలాన రైతులు నానాయిబ్బందుల పాలవుతున్నారు

కనుక ప్రస్తుతానికి ప్రభుత్వము మరికొంత వ్యవధినికల్పిస్తూ రైతు అభివృద్ధి పాటుపడాలని కోరబడుతున్నది

సంస్కృత పరీక్షలు

28 29 తేదీలలో

హైద్రాబాద్ సెప్టెం 22

భారతీయ విద్యాభవన్ బొంబాయి వారి సంస్కృతపరీక్షలు హైద్రాబాద్ కేంద్రంలో యీ నెల 28 29 తేదీలలో జరుగుతాయి

పారంధ ప్రవేశ పరిచయ కోవిద పరీక్షలందు పాల్గొనదలచు అభ్యర్థులు నారాయణగూడలో కల హైద్రాబాద్ కమర్షియల్ కాలేజిలో ఉన్నట్టి భారతీయ విద్యాభవన్ నుండి సాయంత్రం 6 నుండి 7 గంటలలోగా తమ హాల్ టికెట్లు పొందవచ్చును

గోలకొండ గ్రంథాలయం

మేక మూడు మేకపిల్లలు

వెల 0-4-0 కథ ఇవాన్ క్రింగా బిత్రాలు డెమ్ ఫారిన్ లాంగ్వేజస్ పబ్లిషింగ్ హౌస్ బుఖారెస్టు చక్కని మూడు రంగుల బొమ్మలతో పేజీకి రెండులైన్ల చొప్పున ముద్రింపబడిన యీ కథ పిల్లల అతిగా ఆకర్షింపగలదని వేరేచెప్పాల్సిన పనిలేదు కథ చదవ అవసరంలేకుండానే పిల్లలకు బొమ్మల చూస్తేనే తెలిసిపోతుంది పెద్దలు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ విజయవాడ వారి వద్ద లభ్యమవుతాయి

గ్రామరాజ్య పాఠాలు

వెల 0-4-0 ఇది గోపరాజు రామచంద్రరావుగారు గ్రామరాజ్యాదర్శాన్ని వివరిస్తూ చేసిన ప్రసంగాల సంపుటి పెద్దలకు ఆర్థిక సమత పటమట కృష్ణాజిల్లా అని వ్రాయాలి ఆచార్య వినోబాభావేగారు ప్రారంభించిన భూదాన సంపత్తి దాన శ్రమదాన యితాది ఉద్యమాలన్నీ నవసమాజ నిర్మాణముకొరకు ఉద్దేశింపబడినవేనని గ్రామరాజ్యము లోనే సర్వోదయం సాధ్యమని కార్యకర్తల కృషివల్లనే యీ ఆశయ సాధనకు ఉద్యమం సఫలీకృతమవడానికి బోధపడం లభించగలదని వారికి వివిధ విషయాలు అవగాహన అయేందుకు యీ లఘు పుస్తకం పరిచయపరచడమైనది

మహాత్ముడు లక్ష్యించినదిగూడా గ్రామరాజ్యమేనని శ్రీ గోరా యిందు పేర్కొన్నారు గ్రామరాజ్య సిద్ధాంతమును విధానమును అవగాహన చేసుకొనదలచువారికి ఈ పుస్తకము ఉపయోగపడగలదు

బాలురు జాబులు

వెల 0-5-0 ప్రకాశకులు చందా నారాయణశ్రేష్ఠి జనరల్ బజార్ సికింద్రాబాద్ 3 4 తరగతులకొరకు రమేష్‌కుమార్ వీనిని వ్రాశారు గాడిదబరువు పుస్తకాలు చదివినా ఉత్తరాలు సరిగా వ్రాయరాక పోవడము ఒక పెద్ద లోటేను చిన్నపిల్లలకు తమ బంధువులవద్దనుండి వచ్చు లేఖల చదువడమన్నా వారికి తమ చిట్టిచేతులతో వచ్చీరానీ వాక్యాలతో లేఖలు వ్రాయడమన్నా ఎనలేని సరదా ఉంటుంది ఇంద బంధువులకు స్నేహితులకువ్రాయు లేఖలు ఉపాధ్యాయులకు సెలవునకై వ్రాయు లేఖలు మున్నగు యితర విధములయినవి వివిధ నమూనాలని చేర్చబడినవి జాబులు వ్రాయడంలో గమనించాల్సిన అంశములు యేమిటో పేర్కొనబడినవి ఇట్టి గ్రంథాలు పిల్లలకు చాలా అవసరము

రోడ్డు అభివృద్ధి పనులకు రు 5 లక్షలు

న్యూఢిల్లీ సెప్టెం 22

అస్సాం హిమాచల్ ప్రదేశ్ త్రిపురలలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలకు భారత ప్రభుత్వం రూ 5 లక్షలు మంజూరు చేసింది

ఉద్యోగవార్తలు

దక్షిణ విశాఖపట్నం శాశ్వాలిక అసిస్టెంటు కన్సర్ వేటరు వర్కింగ్ ప్లాన్స్ ఆఫీసరు శ్రీ కె గోపాలరావు బదిలీ చేయబడి నిర్మల్ డివిజను డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగా అడవుల డిప్యూటీ కన్సర్ వేటరు శ్రీ ముమ్తాజ్ అలీ స్థానంలో నియమించబడినాడు శ్రీ ముమ్తాజ్ అలీ దక్షిణ నెల్లూరు జిల్లా అడవుల అధికారిగా శ్రీ కె జేమ్స్‌పాల్ స్థానంలో నియమించబడినాడు

కొత్తు చిత్తూరు అసిస్టెంటు కన్సర్వేటరు జిల్లా అడవుల అధికారి శ్రీ సి వేణుగోపాల్ బదిలీ చేయబడి దక్షిణ విశాఖపట్నం వర్కింగ్ ప్లాన్స్ ఆఫీసరుగా శ్రీ ఇ వేణుగోపాలరావు స్థానంలో నియమించబడినాడు

ఖమ్మం శాశ్వాలిక అసిస్టెంటు కన్సర్ వేటరు సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు శ్రీ పాండురంగారెడ్డి బదిలీ చేయబడి చిత్తూరు జిల్లా అడవుల అధికారిగా శ్రీ ఎ వేణుగోపాల్ స్థానంలో నియమించబడినాడు

యెల్లందు ఫారెస్టు స్కూలు గ్రాడ్యుయేటు శ్రీ అబ్దుల్ గఫూర్ ఖాన్ బదిలీ చేయబడి ఖమ్మం సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగా శ్రీ పాండురంగారెడ్డిస్థానంలో నియమించబడినాడు

డిప్యూటీ కన్సర్ వేటరు శ్రీ జలాలుద్దీన్ హసన్ సెలవు నుంచి రప్పించబడి యెల్లందు ఫారెస్టుస్కూలు సూపరింటెండెంటుగా నియమించబడినాడు

పశ్చిమ కర్నూలు జిల్లా అడవుల అధికారి శ్రీ బి ఆర్ రామభద్రయ్య బదిలీ చేయబడి చీఫ్ కన్సర్ వేటరు కార్యాలయంలో అసిస్టెంట్ చీఫ్ కన్సర్వేటరుగా నియమించబడినాడు

చీఫ్ కన్సర్వేటరు కార్యాలయంలో డిప్యూటీ కన్సర్వేటరు అసిస్టెంటుకన్సర్వేటరు శ్రీ ఎ కె మాధుర్ బదిలీ చేయబడి పశ్చిమ కర్నూలు జిల్లా అడవుల అధికారిగా నియమించబడినాడు

వరంగలు డిప్యూటీ కన్సర్వేటరు వర్కింగ్ ప్లాన్స్ ఆఫీసరు శ్రీ సురేశ్ చంద్రి అప్తానా బదిలీచేయబడి చీఫ్ కన్సర్వేటరు కార్యాలయంలో అసిస్టెంటు చీఫ్‌కన్సర్వేటరుగా నియమించబడినాడు

ఉత్తర కడప అసిస్టెంటు కన్సర్ వేటరు జిల్లా అడవుల అధికారి శ్రీ ఎ సుమిత్రన్ బదిలీ చేయబడి కరీంనగరం డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగా నియమించబడినాడు

కరీంనగరం డిప్యూటీ కన్సర్వేటరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు శ్రీ ఎస్ రాఘవన్ బదిలీచేయబడి దక్షిణకడప జిల్లా అడవుల అధికారిగా శ్రీ సి సుమిత్రన్ స్థానంలో నియమించబడినాడు

ఆదోని అసిస్టెంటు కన్సర్ వేటరు జిల్లా అడవుల అధికారి శ్రీ కె సుబన్న బదిలీచేయబడి చీఫ్ కన్సర్ వేటరు కార్యాలయంలో కోఆపరేషన్ ఆఫీసరుగా నియమించబడినాడు

అనిపాబాదు డివిజను డిప్యూటీ కన్సర్ వేటరు డా॥ నూరుద్దీన్ ఖాన్ బదిలీ చేయబడి ఆదోని జిల్లా అడవుల ఆఫీసరుగా శ్రీ కె సుబన్న స్థానంలో నియమించబడినాడు

దక్షిణ నెల్లూరు అసిస్టెంటు కన్సర్ వేటరు జిల్లా అడవుల అధికారి ఎస్ ఎ ఖుద్దూస్ బదిలీ చేయబడి నెల్లూరు జిల్లా అడవుల అధికారిగా శ్రీ టి వి సుబ్బారావు స్థానంలో నియమించబడినాడు- శ్రీ సుబ్బారావు లిఖితపూర్వకే నిమిత్తం జపానుకు వెళుతున్నాడు

నెల్లూరులో ప్రత్యేక డ్యూటీమీద పనిచేస్తున్న అసిస్టెంటు కన్సర్ వేటరు శ్రీ ఎస్ ఆదినారాయణ రెడ్డి బదిలీ చేయబడి నెల్లూరు జిల్లా అడవుల అధికారిగా శ్రీ ఎస్- ఎ- ఖుద్దూస్ స్థానంలో నియమింపబడినాడు-

నిర్మల్ శాశ్వాలిక అసిస్టెంటు కన్సర్వేటరు సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు శ్రీ ఎస్- అబ్దుల్ ఖాదర్ బదిలీ చేయబడి కాకినాడలో ప్రత్యేక డ్యూటీమీద అసిస్టెంటుకన్సర్వేటరుగా నియమించబడినాడు-

కాకినాడలో ప్రత్యేక డ్యూటీమీద పనిచేస్తున్న శాశ్వాలిక అసిస్టెంటు కన్సర్వేటరు శ్రీ ఎస్- నాగిరత్నం బదిలీ చేయబడి నిర్మల్ సబ్ డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగా శ్రీ ఎస్ అబ్దుల్ ఖాదర్ స్థానంలో నియమించబడినాడు

పబ్లిక్ వర్క్స్‌శాఖ ఆంధ్ర జనరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఎ- లక్ష్మీపతి తెలంగాణా కన్‌స్ట్రక్షన్ అప్‌రేషన్ సూపరింటెండింగ్ ఇంజనీరు ఆయన ఛార్జీ పుచ్చుకున్న తేదీ నుంచి నియమించబడినాడు

హైద్రాబాదు రాక

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప

కనిపెట్టినవారు
హైద్రాబాదు నందు
ప్రతి నెల 27 వ తేదీన
తాజ్‌మహల్ హోటల్
కింగ్‌కోఠిరోడ్
ఫోన్ 5591 సంప్రదించవచ్చును
సంప్రదించు వేళలు
ఉ॥ 9 0 గం॥ నుండి 12 30 వరకు
& సా 4 0 గం॥ నుండి 7 30 గం॥ వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు

నవరత్న కల్ప వాడండి
రవల రత్నములు ముత్యములు పగడము పచ్చ గోమేధికము నీలము నీలమణి వజ్రాలు నవరత్నములతో తయారుచేయబడినది
అన్ని విధములైన దీర్ఘవ్యాధులకు అమోఘమైన మందు
సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము
అన్ని క్యాంపుల అడ్రసులకు ఉచిత లిటరేచరుకు వ్రాయండి
Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)

రెవిన్యూశాఖ

రెవిన్యూశాఖ రెవిన్యూ శాఖ సహాయ కార్యదర్శి శ్రీ జి సుబ్బారామయ్యకి 1957 సెప్టెంబరు 14వ తేదీ నుండి 30 రోజులసెలవుమంజూరైంది

రెవెన్యూశాఖ రిజిస్ట్రారు శ్రీ కె వెంకట్‌రామయ్య రెవిన్యూశాఖ సహాయ కార్యదర్శిగా శాశ్వాలికంగా వ్యవహరిస్తాడు-

సహకార శాఖ ఉత్తర నెల్లూరు సహకార సంఘాల డిప్యూటీరిజిస్ట్రారు శ్రీ వి- కొండయ్య దక్షిణ నెల్లూరు సహకార సంఘాల డిప్యూటీరిజిస్ట్రారు ఉద్యోగ విధులను బదిలీచేయబడిన శ్రీ కె- సూర్యనారాయణ స్థానంలో అదనంగా నిర్వరిస్తాడు- శ్రీ వి- కొండయ్యకు అందుకు అదనంగా ప్రతిఫలం చెల్లించబడదు-

స్థానిక పరిపాలన శాఖ నాందేడు లోకల్ ఇంజనీరు శ్రీ జాఫర్ మొహయుద్దీన్ బొంబాయి రాష్ట్రము నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరిగి కేటాయించబడిన తరువాత మెదక్ లోకల్ ఇంజనీరుగా శ్రీ టి ఆర్- కృష్ణస్వామి స్థానంలో నియమించబడినాడు- శ్రీ కృష్ణస్వామి ఆంధ్రప్రదేశ్ నుంచి మైసూరు రాష్ట్రానికి తిరిగి కేటాయించబడినాడు-

శ్రీ టి- ఆర్- కృష్ణస్వామి శ్రీ మొహమ్మద్ హబీబుల్లాచే ప్రస్తుతఉద్యోగ విధులనుంచి విడుదల చేయబడిన తరువాత మైసూరు ప్రభుత్వోద్యోగములో చేరుటకై కోరబడినవారు-

రెవెన్యూశాఖ కర్నూలు అదనపు ట్రెజరీ డిప్యూటీ కలెక్టరు శ్రీ సి- కృష్ణస్వామి ట్రెజరీ డిప్యూటీ కలెక్టరుగా శ్రీ మొహమ్మద్ హబీబుల్లా స్థానంలో పనిచేస్తాడు-

శ్రీ మొహమ్మద్ హబీబుల్లా ప్రస్తుత ఉద్యోగ విధులనుంచి విడుదలైన తరువాత అదనపు ట్రెజరీ డిప్యూటీ కలెక్టరుగా శ్రీ ఎ- కృష్ణస్వామి స్థానంలో పనిచేస్తాడు-

సాంఘిక సంక్షేమం కార్మికశాఖ విజయవాడ ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టరు శ్రీ టి- వి- గోపాలకృష్ణ రెడ్డి ఉద్యోగ సేవలు ఎక్జిక్యూటివ్ ఇంజనీరుగా నియమించబడుటకుగాను నాగార్జున సాగర్ కంట్రోలు బోర్డు పరం చేయబడినవి-

ఆకాశవాణి, గ్రామస్థుల కార్యక్రమాలు

సలహాసంఘసమావేశంసూచనలు

విజయవాడ 21-9-57

ఆకాశవాణి గ్రామస్థుల కార్యక్రమాలలో ఉపన్యాసాలు ప్రసంగాలు ఇంకా తగ్గించి చిన్న పథకాలు చర్చలు మొదలైనవి ఎక్కువ చేయవలసినదిగా ఆకాశవాణి విజయవాడ కేంద్రం గ్రామస్థుల కార్యక్రమ సలహాసంఘం వారు సూచించారు

ఈ సలహా సంఘం యీరోజున ఆకాశవాణి కార్యాలయంలో సమావేశమై చర్చలు జరిపింది సమావేశానికి అసిస్టెంట్ స్టేషన్ డైరెక్టరు శ్రీ జి పి యస్ నాయర్ అధ్యక్షత వహించారు

కొన్ని వ్యవసాయ గోష్ఠి కార్యక్రమాలను ఆయా ప్రదేశాలలో రికార్డు చేసి ప్రసారం చేయడానికి అధికారులు ఏర్పాటుచేసిన పథకాన్ని అభినందిస్తూ దానివల్ల రైతులకు తమతమ రైతిక సమస్యలను నిపుణుల నడిగి తగిన సలహాలను పొందే అవకాశం లభిస్తుందనే ఆశాభావం వెల్లడించబడింది

ధునిక పద్ధతిలో కథలు చెప్పడానికి తోడు పూర్వకాలంనుండీ గ్రామాలలో కథలు చెప్పుకొనే ధోరణిలో కథలకార్యక్రమాలను ఏర్పాటుచేయాలనే సూచనకు సలహాసంఘం వారు ఆమోదం తెలిపారు

తుంగభద్రడామ్‌నిర్మాణంద్వారా ఇప్పుడు లభ్యమౌతూవున్న దీనినిసద్వినియోగం చేసికొనుటకుగాను కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేయాలని సలహాసంఘంవారు సూచించారు

ఈ సలహాసంఘ సమావేశానికి సి హెచ్ మధుసూదనరావు ముప్పిలక్ష్మి నారాయణ ఎ ఎ ప్రసాద్ జి సత్యనారాయణ (సెంట్రల్ రీజినల్ ఆఫీసర్ పంచవర్ష ప్రణాళిక ప్రచారశాఖ) ప్రయాగ నరసింహశాస్త్రి (అసిస్టెంట్ ప్రొడ్యూసర్ గ్రామస్థుల కార్యక్రమం) హైకామేశ్వరరావు (అసిస్టెంటు ప్రొడ్యూసర్ ఎల్లలకార్యక్రమాలు) పి వెంకటేశ్వర్లు (ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి) శ్రీమతి రాజ్యం ఎన్నా (డిప్యూటీడైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆంధ్రప్రదేశ్) పంచవర్ష ప్రణాళిక ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసర్లు (కర్నూలు కాకినాడ), హాజరయ్యారు

త్వరలో ప్రారంభము

Fancy Electric Dry cleaners Dyers

ఫ్యాన్సీ ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్ & డయర్స్

* నాంపల్లి స్టార్ బార్ ఎదుట
* హైదర్‌గూడ కమల్ మంజిల్
* కాచిగూడ స్టేషన్‌రోడ్ హైద్రాబాద్ (ద)

S. S

మహత్తరమైన 8 వ సంయుక్త వారమా

నరసూ వారు సమర్పించు

భలే అమ్మాయిలు

తారాగణం ఎన్ టి రామారావు సావిత్రి గిరిజ రేలంగి జగ్గయ్య గుమ్మడి

నేడు సా॥ 2 30 గం॥ ప్రత్యేక మ్యాటిని

రాజేశ్వర్ నకిందాబాదు — కమల్ హైదాబాదు

మరియు లక్ష్మి - వరంగల్

అతి త్వరలో

రాజశ్రీ వారి

"సతీ అనసూయ"

(తెలుగు)

తా॥ అంజలి ఎన్ టి రామారావు జమున రేలంగి గుమ్మడి

(Cima) రాజశ్రీ రిలీజ్

నేటి రాత్రి — నేటి రాత్రి

జంట నగరములలో ప్రతివారు పొగడుచున్న ఉత్తమ చిత్రము

శ్రావ్యమైన సంగీతము ఇంపైన పాటలకు

నేడే చూడండి

డి ఎస్ ఫిల్మ్స్

* జీవన్ సాథి *

తా॥ అశోక్‌కుమార్ ఉషాకిరణ్ అనూప్‌కుమార్ అమర్‌నాథ్ పమ్మి ధుమల్ (న్యూఢిల్లీఫేమ్)

దర్శకత్వం ఆర్ ఎస్ తార

సంగీతం బులోఎరాని

ప్రభాత్ హైదాబాదు — చిత్రా నకిందాబాదు

నేడు సా॥ 8 30 గం రెండు థియేటరులలో ప్రత్యేక మ్యాటిని

షోటు హెచ్చుతరగతులకు ఉ॥ 10–0 గం॥ నుండి 1–0 గం॥ వరకు మరియు ఆటల సమయమున అడ్వాన్సు బుకింగ్

మరియు ప్రకాష్ గుల్బర్గా

భారత్ ఫిలిమ్ ఎక్స్ఛేంజి విడుదల

గ్రామ వార్తలు

వరంగల్‌లో పౌర విజ్ఞాన తరగతులు

అక్టోబర్ 13 నుండి 24వరకు

వరంగల్ సెప్టెంబర్ 22

వరంగల్ నగరంలో తి 13–10 1957 నా టి నుండి తి 14 10–1957 వరకు పౌర విజ్ఞాన తరగతుల నేర్పరచటానికి నిర్ణయం జరిగింది ఈతరగతుల్లో అన్నిరాజకీయ పక్షాల కార్యకర్తలకూ విద్యార్థులకూ యువజనులకూ ప్రవేశావకాశాలుంటాయి ఉదయం 7 30నుండి9–30వరకూ తిరిగి సాయంత్రం 6 30నుండి 9–30 వరకూ తరగతులు కొనసాగుతాయి ప్రతిరోజు ఒక్కొక్కరు చొప్పున అధ్యాపకులు ఉపన్యసిస్తారు

ఈఉపన్యాసాల మూలంగా దేశంలోని విభిన్న సాంఘిక శక్తులనూ వాటి పాత్రలనూ స్థానిక కార్యకర్తల మరియు యువకులదృష్టికి కొనితేవడం సమావేశకర్తలఆశయం అలాంటికృషి ద్వారా అభ్యర్థులువిజ్ఞానం సమకూర్చుకోగలరని ఆశింపబడుతోంది

గాంధీజం దాని నేటి ప్రయోగ భాగం గతిశాస్త్రిక చారిత్రక భౌతిక వాదం ప్రజాతంత్ర సోషలిస్టు ఉద్యమం సాంఘిక విప్లవంలో సమాజమూ వ్యక్తి – ద్వితీయ పంచవర్ష ప్రణాళిక దాని అర్థశాస్త్ర పునాదులు – నాస్తికోద్యమం ఆచరణలో హ్యూమనిస్టు ఆశయం అవకాశాలు భూదాన కార్యక్రమంలోని అనుభవాలూ గుణపాఠాలు, ఆంధ్ర ప్రాంత ప్రగతికి మన కర్తవ్యాలు భారతీయ దార్శనిక వాదాలు చారిత్రక సమన్వయం నేటి సమాజమూ అస్తిక భావాలు మున్నగు విషయాలపై ఆయా ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్న అనుభవజ్ఞుల ఉపన్యాసాల నేర్పరచుటకు నిర్వాహక సంఘం కృషి చేస్తూ ఉంది

లోహియా స్వామిజీ కంఠంపాటి సత్యనారాయణ బలరామ మూర్తి గోపిచంద్ ప్రభాకర్ జి గోరా వావిలాల బలవంతరెడ్డి గోపదేవ శాస్త్రిగార్లు మున్న గు ప్రముఖులను ఆహ్వానించటానికి ప్రయత్నాలుజరుగుతున్నాయి

ఈ తరగతులలో పాల్గొనుటకు అభ్యర్థులకు ప్రవేశరుసుం రు 1–0 0 మరియు దూరప్రాంతాలనుండి వచ్చు వారికి భోజనవసతి సదుపాయాలేర్పరుప బడగలవు

నిర్వహణకొరకై పెద్దపల్లి యల్ నరసింహారావు శ్రీమల్లాది శ్రీభండారు చంద్రమౌళీశ్వర్ రావు పాపదాశివ రావు వి రాధాకృష్ణరావు నరసింహస్వామి మున్నగుప్రముఖులుసమావేశకర్తలుగా వ్యవహరిస్తున్నారు

ములకనూరు ఉన్ని పారిశ్రామిక సంఘం

ములకనూరు సెప్టెం 22

11–9–1957 న కరీంనగరం జిల్లా పెద్దపల్లి తాలూకాలోని ములకనూరు ఉన్ని పారిశ్రామిక సహకార సంఘపు తృతీయ మహాసభ జరిగినది ఉదయం 8 గంటలకు సహకార పతాకము ఎగురవేయ బడినది

సగలు 8–30 గంటలకు సంఘాధ్యక్షుడు శ్రీ కోరె అయిలయ్యగారిఅధ్యక్షతన రెండువందల ఎబదిమంది ముఖ్యులతో మహాసభసమావేశము జరిగినది హైద్రాబాద్ కేంద్ర ఉన్ని పారిశ్రామిక సహకార సంఘపు ఉపాధ్యక్షులు శ్రీ దర్గపాండురంగం దుర్గయ్యగారును కార్యదర్శి శ్రీ నర్సప్పగారును వరంగలు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘపు కార్యదర్శి శ్రీ యం లక్ష్మయ్యగారును పాల్గొనిరి గ్రామ ప్రముఖులు సహకార అభిమానులు ఇతరప్రముఖులును హాజరైరి

కేంద్ర సంఘపు అధ్యక్షులు శ్రీ మల్లప్ప కొల్లూరుగార్లు ప్రారంభోపన్యాసము గావించిరి వారు తమ ఉపన్యాసమునందు పారిశ్రామికులు కార్యకర్తలు ఐక్యతతో సంఘాభివృద్ధికి కృషి చేయవలెననియు సంఘపు అభివృద్ధితోనే పారిశ్రామికుల అభివృద్ధి కలదనియు నుడివిరి సమావేశములు జరిగినప్పుడు అభివృద్ధికి సంఘమునల్పిన కృషిని ప్రదర్శనముల ద్వారా వ్యక్తపరుచ వలెననియు ఎక్కువ కృషి సల్పుచు మంచి యుత్పత్తిని సాధించుచున్న పారిశ్రామికులకు బహుమతులతోడను ప్రోత్సాహమిచ్చుచు వారినాదర్శముగా తీసికొని ఇతర పారిశ్రామికులును అభివృద్ధి చెందువట్లు చూడవలెనని సంఘ కార్యకర్తలకు సలహా నిచ్చిరి కురుమకులము చాలవెనుకబడియున్నదనియు అట్లు వెనుకబడి యుండుటకు చదువురానిపిల్లల క్షేమమును కోరినచో ఎన్ని కష్టములు వచ్చినను ఓర్చి తమ ఎల్లలకు చదువు నేర్పించవలెనని తెల్పిరి

తరువాత శ్రీ పడాల మొగిళిగారును పడాల చంద్రయ్యగారును సంఘపు నుంచి చెడ్డలను వివరించుచు సంఘ అభివృద్ధికి సభ్యుల క్షేమమునకు అవలంబింప వలసిన మార్గములను విశదీకరించిరి కార్యదర్శి వి వెంకటయ్యగారు నివేదికను చదివి వినిపించిరి తరువాత ఎన్నికలు జరిగి ఈక్రింది నూతనకార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినది

కోరె అయిలయ్య అధ్యక్షులు పడాల రాజమొగిళి ఉపాధ్యక్షులు వి వెంకటయ్య కార్యదర్శి ఈరళ్ళ కొమురయ్య కోశాధిపతి పళ్ళకుంట గౌడ భాజమల్లు మజ్జిక చినమల్లయ్య సమాయ ముత్తయ్య వ వ్వాల చిన్న భర్సయ్య కంకల పెదకొమురయ్య ముత్త రాజమల్లుగారు

రామ్నాడ్ జిల్లాలోని సంఘటనలు

అనాగరకమైనవని ప్రధాని నెహ్రూ

మైసూర్ సెప్టెం 22

మద్రాసు రాష్ట్రంలోని రామ్నాడ్ జిల్లాలో కుల విద్వేషాల వలన జరుగుచున్న కొట్లాటల ప్రస్తావిస్తూ ప్రధాని నెహ్రూ ఇవి అనాగరికమూ తెలివిమాలినవి అని వ్యాఖ్యానించారు ఇట్టి సంఘటనలు జాతీయ ఐక్యతకు భంగకరమని అభిప్రాయపడినారు

రామ్నాడ్ జిల్లాలో కుల విద్వేషాలు రగిలి ఇప్పటివరకు పోలీసులు వాలుగుసార్లు కాల్పులు జరుపవలసి వచ్చింది ఘర్షణల వలన అయితేనేం పోలీసుల కాల్పుల వలన అయితేనేం మొత్తం 80 మంది మరణించారు

ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ప్రజలు కులాల పేరిట భాషల పేరిట పోట్లాడుకొనడం తగదనీ ఇట్టి విభేదాలు విద్వేషాలు జాతీయ ఐక్యతకు భంగకరమనీ దేశాభివృద్ధికి మనం చేస్తున్న కృషిగూడా వీని వలన భంగపడగలదని అన్నారు

కుల భేదాల వలన తలలు పగులకొట్టుకొనడం కుతుకల తెగకోసుకోడం ఏమంత మంచిది? ఇంత అనాగరకంగా తెలివిమాలిన విధంగా వ్యవహరిస్తే దేశం ఎమయ్యేటు అని నెహ్రూ ప్రశ్నించారు

పండిత్ గోవింద వల్లభ పంత్

హైద్రాబాద్ సెప్టెంబర్ 22

కేంద్ర హోం మంత్రి పండిత్ గోవింద వల్లభ పంత్ ఈ నెల 29 వ తేదీన ఎమ్ ఆర్ కృష్ణ ఎం ఎ ఇటీవల ప్రారంభించిన అమ్ముగూడాలోని గాంధీ స్మారక బహుళార్థసాధక పాఠశాలను శ్రీ జవహర్ నగర్ కాలనీని ప్రారంభించగలరు

పశువుల మేతకు బాధ

మహబూబునగరం జిల్లా యాదవుల నివేదన

మహబూబునగరం సెప్టెం 22

స్వాతంత్ర్యము సిద్ధించిన ఎమ్మటనుండి రావు 9 సంవత్సరాలనుండి గాయెరాను బంచెరాయెపోరంపోగు భారిజ భాజా లావనీ భూములను అనుమతి లేకుండ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకొని గొర్రెలు తిరుగుటకు వీలు గాకుండా సాగు గావిస్తు వచ్చినారు 4 సంవత్సరాలనుండి భూపంపిణీవారు హరిజనులకు వెనుకబడ్డ జాతులవారికి లావనీ భూములను పంచినారు ఈ విధానమున భూమియున్నవారే లాభపడుట జరిగినది గొర్రెలు పశువులు మేయుటకు యెటుచూచిన ప్రతి గ్రామమున వచ్చికబయళ్ళు కానరాకుండ యన్ని పశువులను బయటకు తోలడము కష్టమైపోయినది గొర్రెలను పశువులను కాయువారు యెన్నో బాధలకు గురియగుచున్నారు పాలుయిచ్చు బర్రెలు అలమందలు గొర్రెమందలు వృద్ధి యగుటకవకాశము లేకుండుచున్నది వ్యవసాయమునకుపయోగపడు కోడెల పెంపకమునకు సరియగు మార్గము పాలకేంద్రాలను పల్లెలలో తెరిచే విధానము అసలుపల్లెటూళ్ళలో లేకుండా పోవుచున్నది పశుసంపద వలనే కృషి తత్వంపశురక్షణవలనే ప్రజలసౌఖ్యమన్న మాట సన్నగిల్లుచున్నది

ప్రభుత్వ చట్ట ప్రకారము పశురక్షణకు యెంతభూమి కావలయును అనగా 10 వ వంతు భూమి పశుసంచారమునకు యుంచాలని ఆక్రమిత భూములను పశురక్షణకివ్వాలని ఇటీవల మహబూబునగరము జిల్లా వావేళ్ళ సర్పంచులు యాదవగారు యస్ మహానంది యాదవగారు యెలుగున మోని బాలకిష్టయ్య యాదవగారు రెవిన్యూమంత్రిగారికి విజ్ఞప్తి సర్పించుకోగా మంత్రిగారి విషయము తప్పక విచారణ గావించిఅమలువరుతుమని సానుభూతి తోతెలిపిరి

అభివృద్ధికృషికి సుశిక్షితులైన సిబ్బంది

కేంద్ర సమాజాభివృద్ధి సంస్థ సమావేశం

న్యూఢిల్లీ సెప్టెం 21

సమాజాభివృద్ధి కార్యక్రమ కేంద్ర సంస్థ భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షత క్రింద ఇటీవల యిక్కడ సమావేశమయింది

యీ సమావేశానికి ప్రణాళికా సమితి ఉపాధ్యక్షుడు శ్రీ టి టి కృష్ణమాచారి ప్రణాళికా శాఖామంత్రి శ్రీ జి ఎల్ నందా కేంద్ర ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రణాళికా సమితి సభ్యుడు శ్రీ కె ఎ నియోగి సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ దేవస్ కె డే ప్రభృతులు హాజరయ్యారు

జాతీయ వికాస సమాజ నికాస కేంద్రాలలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అవసరం కాగల వివిధ తరగతుల సాంకేతిక సిబ్బందిని గురించి యీసమావేశంలో చర్చలు సాగాయి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి దేశంలో 50వేల మంది గ్రామసేవకులు అవసర మవుతారని కేంద్ర సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ యీ సమావేశానికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నది 18 వేల మంది గ్రామసేవకులకు అప్పుడే ప్రభుత్వం శిక్షణ గరిపింది ఇప్పుడు దేశంలోగల 55 శిక్షణ కేంద్రాలలోనూ 77ప్రాథమిక వ్యవసాయ పాఠశాలలలోను ఇక ముందు నెలకొల్పబడనున్న 17 కొత్త విభాగాలలోను పాఠశాలలలో మిగిలిన గ్రామసేవకులకు తర్ఫీదు ఇవ్వడం సాధ్యపడుతుంది

ఇక బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లూ వ్యవసాయ విస్తరణ పశు సంవర్ధన శాఖోద్యోగులూ సాంఘిక విద్యా కార్యకర్తలూ ద్వితీయ ప్రణాళికా కాలంలో అవసరమైనంత లభించగలరని ఆశించబడుతోంది

గ్రామ సేవకులూ సాంఘిక విద్యాకార్యకర్తలూ తగినంతమంది లభించడానికి అవకాశాలు లేవని సమాజాభివృద్ధి మంత్రిత్వశాఖ రూపొందించిన నివేదికలో పేర్కొనబడింది ద్వితీయ ప్రణాళికా కాలం పూర్తి అయ్యేనాటికి సుమారు 35 వందల మంది గ్రామసేవికలు అవసరమవుతారు అయితే 1957 మార్చి నెలాఖరు నాటికి 403 గురు గ్రామసేవికలు మాత్రమే తర్ఫీదు పొందారు దీనికి కారణం యీ కార్యక్రమాలలో పాల్గొనేందుకు తగినంతమంది మహిళలు ముందుకు రాకపోవడమే

గ్రామ ప్రాంతాలలో ఓవర్‌సీర్ల కొరతను తీర్చడానికి కేంద్ర కార్మిక కేంద్ర విద్యామంత్రిత్వ శాఖలు ఎక్కువగా కృషి జరుపుతున్నాయి

అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి వాటిని అమలు జరపడంలో పార్లమెంటు సభ్యుల శాసనసభ్యుల సన్నిహిత సహకారం సంపాదించేందుకు కేంద్ర సమాజాభివృద్ధిశాఖ తీసుకున్న చర్యలను యీ సమావేశం సమీక్షించింది

జాతీయ వికాస సమాజ వికాస కార్యక్రమాల పురోగతిని గురించిన తాజా సమీక్షను అంతకుపూర్వం శ్రీ ఎస్ కె డే సమావేశానికి అందజేశారు ఇప్పుడు మొత్తం దేశంలో 2 122 అభివృద్ధి కేంద్రాలు పని కొనసాగిస్తున్నాయి వాటిలో2 78 000గ్రామాలు చేరి ఉన్నాయి సుమారు 15 కోట్ల మంది ప్రజలు అంటే భారతదేశపు గ్రామీణ జనాభాలో సగానికిపైగా యీ కార్యక్రమాల క్రింద ప్రయోజనాలు పొందుతున్నారు

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్లు పోయినవి

క్రింది పేర్కొన్న స్టేషన్లలో ఆయా డాక్యుమెంట్లు పోయినవి వాటిని ఉపయోగించి మోసగించ ప్రయత్నించరాదని ప్రజలకు హెచ్చరించబడుతున్నది

(1) వాడిబందర్ - విదేశీ టుపే గూడ్స్ బుక్ నంబర్లు 466101 నుండి 466200 వరకూ ఫోలియో నెం 466199 కు చెందిన రైల్వే రిసిట్ ఫాయిల్ బుక్ నెంబర్లు 4224/1 నుండి 4224/100 వరకూ ఫోలియో నెం 4224/96 కు చెందిన ఫాయిల్స్ అన్నీ బుక్ నెంబర్లు 535101 నుండి 535200 వరకూ ఫోలియో నెం 535200 కు చెందిన ఇన్‌వాయిస్ ఫాయిల్ బుక్ నెంబర్లు 566901 నుండి 567000 వరకూ రైల్వే రిసిట్ ఫాయిల్ ఫోలియో నెం 566970 బుక్ నంబర్లు 641401 నుండి 641500 వరకూ ఫోలియో నెం 641500కు చెందిన ఫాయిల్స్ అన్నీ బుక్ నెంబర్లు 645901 నుండి 646000 వరకూ ఫోలియో నెం 646000 కు చెందిన ఫాయిల్స్ అన్నీ బుక్ నెంబర్లు 650301 నుండి 650400 వరకూ ఫోలియో నెం 650319 లోని ఫాయిల్స్ అన్నీ బుక్ నెంబర్లు 610000 నుండి 610100 వరకూ ఫోలియో నెం 610020 లోని ఫాయిల్స్ అన్నీ బుక్ నంబర్లు 610400 నుండి 610500 వరకూ నెం 610456 ఫోలియో లోని ఫాయిల్స్ అన్నీ బుక్ నంబర్లు 666101 నుండి 666200 వరకూ ఫోలియో నెం 666106 కు చెందిన రిసీట్ ఫాయిల్ బుక్ నంబర్లు 711501 నుండి 711600 ఫోలియో నెం 711614 కు చెందిన రిసీట్ ఫాయిల్ బుక్ నంబర్లు 723101 నుండి 723200 వరకూ ఫోలియో నెం 723117 కు చెందిన రిసిట్ ఫాయిల్; లోకల్ గూడ్స్ ఇన్‌వాయిస్ పెయిడ్ బుక్‌లో నెంబర్లు 66901 నుండి 67000 వరకూ ఫోలియో నెం 67000లోని ఫాయిల్ అన్నీ (2) కార్టన్- మనిరిసిట్ బుక్ నెం 5828 లోని ఫోలియో నెం 3 ఆఫ్‌ఫాయిల్ విదేశీగూడ్స్ ఇన్‌వాయిస్ నుండి టుపే బుక్ నెం 7850 ఫోలియో నెం 7851/1 లోని రికార్డుఫాయిల్ బుక్ నెం 7851 నుండి ఫోలియో నెం 100 లోని జంక్షన్ ఇన్‌వాయిస్ ఫాయిల్ (3) బేలంగంజి పేగన్ రిజిస్ట్రేషన్ ఫీ డిపాజిట్‌మనీ రిసిట్ బుక్ నెంబర్లు 49701 నుండి 49800 వరకూ ఫోలియో నెం 49713 లోని ఫాయిల్స్ వరకూ ఉపయోగించబడినవి (4) బినా– లోకల్ ఎక్సెస్‌ఫేర్ రిసీట్ బుక్ నెం 6695 పూర్తి పుస్తకం (5) థోల్పూర్- మెమో బుక్ నెం 1112 ఫోలియో నెం 50 కి చెందిన అకౌంట్స్ మరియు స్టేషన్ ఫాయిల్ (6) ఇటార్సి లోకల్ ఎక్సెస్‌ఫేర్ రిసీట్ బుక్ నెం 1879 నుండి ఫోలియో నెంబర్లు 43 నుండి 50 వరకూ అకౌంట్స్ ఫాయిల్స్ బుక్ నెం 1865 నుండి ఫోలియో నెంబర్లు 1 నుండి 50 వరకూ అకౌంట్స్ ఫాయిల్స్ (7) నర్సింగపూర్ లోకల్ ఎక్సెస్‌ఫేర్ రిసీట్ బుక్ నెం 89 ఫోలియో నెం 82 నుండి 50 ఫాయిల్స్ ఉపయోగించనివి (8) లోంబాయి వి టి లోకల్ ఎక్సెస్‌ఫేర్ రిసీట్ పుస్తకం నెం 8865 నుండి ఫోలియో నెం 24 రిసీట్ ఫాయిల్

27-9-57 శుక్రవారము ఉ॥ 11-30 నుం

బ్రహ్మాండమైన విడుదల

బహోర్ లడ్కీ ఫహాలీ ఝులక్ మరియు భాయ్‌భాయ్"

దర్శకత్వము వహించి ఇప్పుడు సమర్పించుచున్న

ఎమ్ వి రామన్ వారి

* ఆశా *

(మహత్తర గేవాకలర్ & టెక్నికలర్ నృత్యములు)

తారాగణం వైజయంతిమాల & కిషోర్‌కుమార్

ప్రాణ్ లలితాపావారీ నైగ టంప్రకాష్

నిర్మాత దర్శకుడు ఎం వి రామన్ — సంగీతం సి రామచంద్ర

కథ జవర్ ఎన్ సీతారామ్

నృత్యములు సోహన్‌లాల్ బి మోహన్‌లాల్

పెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ రేపటి నుంచి

రెండు సినీమాహాలుల వద్ద ఉ 11 గం॥ నుంచి 1 గంట వరకు ప్రదర్శన సమయమున ఇవ్వబడును

లిబర్టి హైద్రాబాదు — రాయల్ హైద్రాబాద్

శుక్ర శని ఆదివారములయందు 4 ఆటలు

ఉ॥ 11–30 3–0 6 15 మరియు 9 30 గం॥

(Truplx) జగన్ పిక్చర్స్ రిలీజ్

26-9-57 గురువారము నుండి విడుదల

ఎస్ పి పిక్చర్స్ వారి

* షేరూ *

తారాగణం కలినీజయరంజన్ అశోక్‌కుమార్ జాగిర్దార్ అనూప్‌కుమార్ రాంధీర్ కుర్దీప్‌కార్ & ఎంద్రకాశ్

మనోహర్ - నకిందాబాద్

(Truplx) శ్రీరామ్ ఎక్సర్స్ విడుదల

మహత్తరమైన 8 వ సంయుక్త వారము

రహత్ మహల్ హైద్రాబాదు — ప్యారడైజ్ నకిందాబాదు — చౌదరి వరంగల్

నేడు సా॥ 2–30 గం॥ ప్రత్యేక మ్యాటిని

(Cima) (పూర్ణా రిలీజ్)

నేటి రాత్రి — నేటి రాత్రి

అనుపమ వారి

ఎం.ఎల్.ఎ తెలుగు

తారాగణం సావిత్రి సూర్యకళ గిరిజ జగ్గయ్య గుమ్మడి రమణారెడ్డి రమణమూర్తి (కొత్తనటుడు) ఖుర్షీద్ (హైద్రాబాదు ఫేమ్)

సాగర్ హైద్రాబాదు — ప్యారమౌంట్ నకిందాబాదు — మార్కండేయ వరంగల్

నేడు సా॥ 2 30 గం॥ ప్రత్యేక మ్యాటిని

Truplx విజయ విడుదల